### సీఎం ప్రసంగం వినేందుకే వచ్చా..



మందమర్రి రూరల్, నవంబర్ 7 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగాన్ని వినేందుకు ఇంతదూరం వచ్చా. కేసీఆర్ సీఎం అయిన తర్వాత బాల్క సుమన్ సారథ్యంలో మా నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందింది. కేసీఆర్ సార్ నియోజకవర్గ అభివృద్ధికి తీసుకున్న చర్యలను పూసగుచ్చినట్లు వివరించారు. ఇంతలా చేసిన కేసీఆర్ సార్‌కు, మా ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు ఓటు వేసి, రుణం తీర్చుకుంటం. **- రానవేని రాజయ్య, ఆకెనపల్లి**

### బీఆర్ఎస్ పాలన భేష్..



మందమర్రి రూరల్, నవంబర్ 7 : బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన బాగుంది. అందుకు నిదర్శనం సంక్షేమ పథకాలే. వేల కోట్ల రూపాయాలు నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించి, తక్కువ కాలంలో ఎక్కువ ప్రగతి సాధించిన పార్టీ. అందరి బాగు కోసం సంక్షేమ పథకాలను పెట్టిన మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్. అలాంటి ప్రభుత్వ పాలన ఇంకా కొనసాగాలి. **- గుర్రపు మల్లమ్మ, మందమర్రి**

### మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి..



మందమర్రి రూరల్, నవంబర్ 7 : ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, ఎవరెన్ని మాయ మాటలు చెప్పినా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమనన్నే. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి ప్రజలందరికీ తెలుసు. మళ్లీ సీఎంగా కేసీఆరే వస్తారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన కేసీఆర్ సార్‌కే మా ఓటు. **- ఇందూరి స్నేహ, మందమర్రి**

### అభివృద్ధి ఘనత ఎమ్మెల్యే సుమన్‌దే..



మందమర్రి రూరల్, నవంబర్ 7 : 60 ఏండ్లలో జరగని చెన్నూర్ అభివృద్ధి బాల్క సుమన్ హయాంలో జరిగింది. గ్రామాలకు రోడ్లు, వాగులపై బ్రిడ్జీలు లేక అవస్థలు పడ్డ ప్రజలు, సుమన్ పాలనలో వెలుగు చూసిన్రు. ప్రజల పక్షాన నిలబడిన నాయకుడికి, అభివృద్ధే ఎజెండాగా సాగుతున్న సుమనన్నకే మా సంపూర్ణ మద్దతు ఉంటుంది. **- రాచకొండ స్వాతి, మందమర్రి**

### అన్నదాతకు అండగా..



మందమర్రి రూరల్, నవంబర్ 7 : బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలిచింది. రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్, రుణమాఫీ తదితర సంక్షేమ పథకాలను అమలు చేసి రైతు పక్షపాతిగా నిలిచింది. రైతు సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్న కేసీఆర్ సార్‌కు దీవెనలు ఎప్పుడూ ఉంటాయి. **- కుక్క శ్రావణ్ మందమర్రి**

### హ్యాట్రిక్ సీఎం కేసీఆరే..



మందమర్రి రూరల్, నవంబర్ 7 : కేసీఆర్ సీఎంగా హ్యాట్రిక్ కొట్టడం పక్కా. రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కేసీఆర్ ముచ్చటగా మూడోసారి సీఎం పీఠం ఎక్కనున్నారు. ప్రజల కోసం ఎన్నో చేసిన కేసీఆర్ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైంది. కేసీఆర్ ఎక్కడ సభ పెట్టినా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయవంతం చేస్తున్నారు. **- దుర్గం జీవిత మందమర్రి**

### కేసీఆర్ చొరవతోనే ఉద్యోగం..



మందమర్రి రూరల్, నవంబర్ 7 : సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో కారుణ్య నియామకాల ద్వారా నాకు సింగరేణి ఉద్యోగం వచ్చింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సింగరేణి కార్మికులపై ఉన్న మమకారంతో ఉద్యోగ అవకాశాలను కల్పించడం గొప్ప విషయం. ఈ ఎన్నికలలో కూడా సింగరేణి కార్మికులు బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చి కారు గుర్తుకు ఓటు వేసి రుణాన్ని తీర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నరు. **- అందె శ్రీకాంత్ మందమర్రి**

# సింగరేణిని ముంచిందే కాంగ్రెస్..

- తెలంగాణ కొంగు బంగారం ఈ నల్లనేల..
- ఆ పార్టీ 4,600 ఉద్యోగాలిస్తే.., మేము 19,400 ఉద్యోగాలిచ్చాం..
- పోగొట్టిన డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించాం..
- చెన్నూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్



ప్రజా ఆశీర్వాద సభకు బతుకమ్మలతో వస్తున్న మహిళలు



మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

మంచిర్యాల, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : సింగరేణి సంస్థ తెలంగాణదేనని, నిజాం రాజు ఉన్నప్పుడు పెట్టుకున్న కంపెనీ అని, మొత్తంగా ముంచింది కాంగ్రెస్ పార్టీయేనని ముఖ్యమంత్రి కేసీఆర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సింగరేణి సంస్థను నడుపరాక కేంద్రం దగ్గర కోట్ల రూపాయల అప్పు తెచ్చిందని విమర్శించారు. అప్పు తీర్చలేక కేంద్రానికి 49 శాతం వాటా కింద అమ్మిందన్నారు. తెలంగాణ ఆస్తిని కేంద్రానికి కట్టబెట్టిన దద్దమ్మ పార్టీ కాంగ్రెస్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మందమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. అప్పట్లో ఎవరైనా కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే కేవలం రూ.లక్ష ఇచ్చి చేతులు దులుపుకునేవారన్నారు. గోదావరిఖనిలో కార్మికులు చనిపోతే లక్ష రూపాయలు ఇస్తానంటే కొప్పుల ఈశ్వర్, కెంగర్ల మల్లయ్య, రాజిరెడ్డి ధర్నా చేసిండ్రని గుర్తుచేశారు. ఎక్స్‌గ్రేషియా పెంచి ఇవ్వాలని కోరితే ఇయ్యలేని దద్దమ్మ పార్టీలు.. వారిని నెల రోజులు జైళ్ల పెట్టించాయని మండిపడ్డారు ఆ సమయంలో తాను కూడా అక్కడికి వెళ్లానని గుర్తుచేసుకున్నారు. ప్రకృతి ప్రసాదించిన వరం, తెలంగాణ కొంగు బంగారం సింగరేణి అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. సింగరేణి సంస్థకు 134 ఏండ్ల ఘనమైన చరిత్ర ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 కోట్ల బిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలుండగా, ఇప్పటి వరకు కేవలం కోటిన్నర బిలియన్ టన్నుల బొగ్గును కూడా తీయలేదని, ఇంకా ఎనిమిదిన్నర కోట్ల బిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నాయన్నారు.

### కాంగ్రెస్ 4,600 ఉద్యోగాలిస్తే, మేం 19,400 ఉద్యోగాలిచ్చాం..

కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల అనుబంధ యూనియన్‌లే సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టాయని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పార్టీ వచ్చినంకనే డిపెండెంట్ ఉద్యోగాలు పునరుద్ధరించి, ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. కాంగ్రెస్ హయాంలో 4,600 మందికి మాత్రమే ఉద్యోగాలిస్తే తెలంగాణ ప్రభుత్వం వచ్చినంక 19,400 మందికి ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. సింగరేణి కార్మికులు, యువ కార్మికులు ఈ తేడాను గమనించాలని కోరారు. పోగొట్టిన డిపెండెంట్ ఉద్యోగ హక్కును తిరిగి కల్పించడంతో ఎంతో మంది సింగరేణి కార్మికుల బిడ్డలు నేడు ఉద్యోగాలు చేసుకుంటూ ఆనందంగా ఉంటున్నారని గుర్తుచేశారు. అలాగే 2014లో రూ.419 కోట్లు సింగరేణి సంస్థకు లాభాలు వస్తే, తెలంగాణ వచ్చినంక కార్మికులకు అన్ని వసతులు కల్పించడంతో పని మంచిగై ఇప్పుడు రూ.2,184 కోట్ల లాభాలు వచ్చినయని చెప్పారు. నాడు దసరా, దీపావళి బోనస్ రూ.300 కోట్లు ఇవ్వమంటే ఇయ్యలేదు కానీ, నేడు వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ హయాంలో 18 శాతం లాభాల వాటా ఇస్తే ఇప్పుడు 35 శాతం ఇస్తున్నామని పేర్కొన్నారు. చిన్నాపెద్ద కార్మికులకు దాదాపు రెండున్నర లక్షల రూపాయల వరకు వస్తున్నాయన్నారు.



సభలో నృత్యాలు చేస్తున్న సింగరేణి కార్మికులు

### పార్టీలను చూసే కార్మికులు ఓటు వేయాలి..

తెలంగాణను చెడ గొట్టింది కాంగ్రెస్ పార్టేయేనని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్సే కాక బీజేపీ ప్రభుత్వం అన్ని రంగాలను ప్రైవేటు పరం చేస్తున్నదని దుయ్యబట్టారు. ఇందులో భాగంగా మనకున్న బొగ్గును కూడా ప్రైవేటుపరం చేయాలని చూసిందని, దానిని మనం అడ్డుకొని కాపాడుకున్నామని గుర్తుచేశారు. అంతేకాకుండా సింగరేణి ప్రాంతంలో నివాసముంటున్న కార్మికులు, రిటైర్డ్ కార్మికులకు కొత్తగూడం, ఇల్లెందు, మందమర్రి, బెల్లంపల్లి, మంచిర్యాల తదితర ఏరియాల్లో సుమారు 45 వేల మందికి ఇండ్ల పట్టాలు అందజేశామన్నారు. మరోవైపు సొంతగా ఇండ్లు కట్టుకుంటే వారికి రూ.10 లక్షల వడ్డీ లేని రుణం అందజేస్తున్నట్లు చెప్పారు. కార్మికులు పార్టీలను చూసి ఓటు వేయాలని, మాయమాటలు నమ్మవద్దని కోరారు. బాల్క సుమన్ విజ్ఞప్తి మేరకు పెర్క్స్ ట్యాక్స్‌ను కోలిండియాలో మాదిరిగానే ఇక్కడ కూడా కడుతామన్నారు. రైటైర్డ్ ఉద్యోగులకు ఇండ్లు ఇవ్వడంతో పాటు మిగిలిన సమస్యలను మానవతాదృక్పథంతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎంపీ వెంకటేశ్ నేతకాని, మంచిర్యాల, బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థులు దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, ఎమ్మెల్సీలు దండే విఠల్, మధుసూదనాచారి, రఘోత్తం రెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు వెంకట్రావు, రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలివస్తున్న ప్రజలు



సభకు తరలివస్తున్న సింగరేణి కార్మికులు

# నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి..

- ప్లాట్ల ఆక్రమణకు మంచిర్యాల కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్ సాగర్ రావు ప్రయత్నం..
- న్యాయం చేయాలని బాధితులు మొర..

హిమాయత్‌నగర్, నవంబర్ 7 : నకిలీ డాక్యుమెట్లను సృష్టించి, తమ ప్లాట్లను ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న మంచిర్యాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే ప్రేమ్ సాగర్ రావుపై అధిష్టానం చర్యలు తీసుకోవాలని కృష్ణానగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఉపాధ్యక్షుడు వీ సత్యనారాయణ డిమాండ్ చేశారు. హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడ్చల్ జిల్లా కాప్రాలోని వంపుగూడ గ్రామంలో 639, 643, 644, 647, 648, 654 సర్వే నంబర్లలోని భూములను 1983 నుంచి 2000 వరకు పట్టాదారుల నుంచి 706 ప్లాట్లను కొనుగోలు చేశామనానరు. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రేమ్‌సాగర్ రావు తమ ప్లాట్లపై కన్నేసి ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. రాజకీయ పలుకుబడిని వినియోగించుకొని తన బావమరిది సత్యనారాయణరావు, అనుచరులతో కలిసి వేదింపులకు గురి చేయడంతో పాటు, దాడులకు పాల్పడుదున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు సర్వేచేసి, తమ భూములుగా తేల్చడంతో అక్కడ ఇండ్ల నిర్మాణాలు చేపడితే ప్రేమ్‌సాగర్ కూల్చివేయిస్తున్నాడని వాపోయారు. తమకు న్యాయం చేసి భూములు దక్కేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో సొసైటీ నాయకులు వెంకట్‌రెడ్డి, భువనేశ్వర్‌రెడ్డి, పరశురాం, సాల్మన్, లక్ష్మి, సువర్ణ పాల్గొన్నారు.



హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో మాట్లాడుతున్న సత్యనారాయణ